# డామిట్ కథ అడ్డం తిరిగింది

"రాయ్ శశీ ఏంటీ విశేషం అందరకీ స్వీట్లు పంచుతున్నావ్' అంది గిరిజ.

"టాప్ సీక్రెట్" అంది ఉషారుగా.

ఎన్నడూలేంది శశి స్వీట్లు పంచుదే? ఆశ్చర్యంగా మిగతా స్టాఫ్ ఆమెవైపు చూస్తున్నారు.

తను మాత్రం నవ్వుతూ తనదైన శైలితో శశి స్వీట్లు పంచుతూనే వుంది.

"హాయ్ వాటీస్‌దిస్" సెక్షన్ హెడ్ రాకతో "మీరుకూడా స్వీటు తీసుకోండి సార్. మనకు రేపటితో పొగరాయుడితో విముక్తి, ఇన్నాళ్ళు ఆ పొగ కంపు భరించలేకపోయాము ఏదో సీనియర్‌గదా అంటూ ఓపికపట్టాము" అంది శశి.

ఇంట్లో వాళ్ళు ఎలా భరిస్తున్నారో ఈ పొగ కంపును. ఓహో అదా సంగతి ఆయనకేమో మగ మహారాజు రింగులు రింగులు పొగ ఊదుతూ కబుర్లు చెప్పడంలో ఆయన ఓ సినిమా హీరోలా ఉంటాడు" అంది అపర్ణ.

"ఆయనది నీ పక్కసీటేగా ఆ పొగకు అవాటుపడి ఉంటావు. వెనకటి ఓ సామెత చెప్పినట్టు మల్లెపూల వాసనకు నిద్రపట్టలేదని ఖాళీ చేపలబుట్టలోని నీళ్ళను చల్లుకొని పడుకుందట" నీరజ.

ఇంతకీ ఆ మగపొగరాజు గురించి చెప్పాలి కదా అదొక ప్రభుత్వ కార్యాలయం దాదాపు పాతిక సంవత్సరాల నుండి చిరుద్యోగము నుండి గురుద్యోగం దాకా అంచెలంచెలుగా ఎదిగి సీనియర్ ఆఫీసరు అయ్యాడు. కబుర్ల మనిషి ఎర్రరగా బుర్రగా ఉంటాడు. ఒకప్పుడు మందు భాయి కూడానట. అయితే ప్రముఖ వైద్యుల డెత్ వార్నింగ్ ఇచ్చినప్పటినుండి మందు బందు చేసి 'చేయిన్ స్మోకరు'గా మార్పియి ఆఫీసులోని ముఖ్యంగా ఆడవాళ్ళ ప్రాణాలు తీస్తాడు. ఒక్క చేత్తో సిగరెట్టు పట్టుకొని విలాసంగా కబుర్లు చెబుతూ కాలక్షేపం చేస్తుంటాడు.

ఇంతలో మనకథానాయకుడు మదనగోపాల్ అక్కడకు రావడం చూసి "ఈ స్వీట్ తీసుకోండి సార్" అంటూ శశి స్వీట్ అతనికి అందించింది.

**కొలనుపాక మురళీధరరావు**

"ఏంటీ విశేషం? ఎనీ గుడ్ న్యూస్" ఆశ్చర్యంగా అడిగిన మదన్‌గోపాల్ గారితో "ఇటీస్ టాప్ సీక్రెట్ సార్" ఇంక రెండు రోజుల్లో మాకు విముక్తి" కలుస్తాను సార్ ఓ నమస్కారబాణం, ఓరచూపుతో అక్కడి నుండి కదిలింది శశి.

"రెండు రోజులు ఉత్కంఠత భరించాలి బాబోయ్" ఓ కుర్ర కొలీగ్ తలపట్టుకుంటూంటే అందరూ నవ్వారు.

రెండు రోజులు గడిచాయి ఏమీ కాలేదే. నో చేంజ్ ఇంది ఆఫీసు ఇంగ్లీషు గొణుక్కున్నాడు థామస్.

ఇంతలోని ఒక నోటీస్ తీసుకువచ్చాడు అటెండర్. రేపు ముప్పై ఒకటి రోజున మదన్‌గోపాల్ గారి పదవీ విరమణ సన్మానం అభినందన. అప్పటికీ అందరికి స్వీట్ పంపకంలోని నిగూఢ రహస్యాన్ని తెలుసుకున్నారు.

ముప్పై ఒకటవ రోజు రానే వచ్చింది సాయంకాలం ఆఫీసు ఆవరణలో మదన్‌గోపాల్ గారి పదవీ విరమణ సన్మానం అభినందన సభలో వక్తలు అతని పనిచేసే విధానం, వ్యక్తిత్వం గుఇరంచి పొగుడుతూ "అయ్యా మీరు ఇక పదవీ విరమణ పొందుతున్నారు గనుక చైనుస్మోకింగ్ మానివేస్తే మీ బడ్జెట్‌కు లోటుండదని" మూల నుండి ఎవరో కీచుగొంతుతో అరిచారు. అందరూ చప్పట్లు కొట్టారు.

ఆ తరువాత కొలీగ్స్ తమకు తోచిన విధంగా గిఫ్ట్ ప్యాకెట్లు ఇచ్చారు. అయితే ఒకరు మదన్ గోపాల్ గార్కి ఓ పెద్ద ప్యాకెట్టు ఇచ్చి రమ్మన్నారని ఆగంతకుడు అందమైన ప్యాకెట్టును అతని చేతిలో పెట్టి అదృశ్యమైపోయాడు.

ప్యాకెటు చాలా బరువుగా ఉన్నది ఆశ్చర్యంగా ఉందే దీంట్లో ఏముంటుందబ్బా ఆలోచిస్తుండగానే అతని మిత్రులు "హై వీ హెల్ప్ యూ అంటూ అతని చేతిలో నుండి తీసుకొని అబ్బో చాలా బరువుగా వుంది సార్" ఇంటిదాకా పట్టుకొస్తాం అని ఇద్దరు కల్సి ఆ ప్యాకెట్టును తీసుకొని మదన్ గోఆపల్ గారిని ఇంటిదాకా దిగబెట్టి

''గుడ్ నైట్ విష్ యూ హ్యాపీ రిటైర్డు లైఫ్'' విష్ చేస్తూ సెలవు తీసుకున్నారా మిత్రులు. ఇంట్లోకి వెళ్ళగానే ప్యాకెట్టు తెరిచాడు నోస్మోకింగ్ ముసలిపీనుగా అని రాసిన పేపరు మాత్రమే ఉంది!

ఇంతటితో ఈ కథ ముగిస్తే అన్ని కథల మాదిగా ఉండేది. వారం రోజులు గడిచాయి. మదన్‌గోపాల్ గారు 'టిప్ టాప్‌గా' తయారై అదే తను ఇంతకు ముందు పనిచేసిన ఆఫీసులో ప్రత్యక్షమయ్యాడు.

'మళ్ళీ తగలడ్డాడేంటీ' అన్నట్టు కొంతమంది ముఖముఖాలు చూసుకుంటున్నారు. ముఖ్యంగా లేడీ కొలీగ్స్.

''గురుడు మళ్ళీ వచ్చాడేంటే'' గుసగుసలాడుకున్నారు. వారిని చూసీ చూడనట్టుగా తనదైన స్టైలులో చీఫ్ ఆఫీసర్‌గార్ని కలుసుకొని తన జేబులో కవరు అందించాడు నింపాదిగా.

''కంగ్రాట్స్ మిస్టర్ మదన్ గోపాల్‌గారు. కేసుగెలవడం అందులో ఇదే ఆఫీసులో ఇన్‌ఛార్జీగా రావడం ఈ ఆఫీసుకు పూర్వపు కళ వచ్చింది'' అంటూ అభినందించాడు చీఫ్.

''ఈరోజే జాయిన్ కండీ'' గుడ్ డే అభినందిస్తూ మిగతా స్టాఫ్‌కు చకచకా సూచనలిచ్చాడు చీఫ్ ఆఫీసర్ భువన చంద్రగారు.

''ఏంటే కథ అడ్డం తిరిగిందీ'' లేడీ స్టాఫ్ ఆలోచనలో పడ్డారు. గురుని సర్వీస్ రెండు సంవత్సరాలు పెంచారని కోర్టు ఆర్డర్సు తీసుకువచ్చాడు. అన్నారెవరో?

''మరి నా స్వీట్ ప్యాకెట్టు గంగలో కల్సిందే''

''ఇంతలో హాయ్ ఫ్రెండ్స్ టేక్ ద స్వీట్'' అంటూ మదనగోపాల్ గారు వచ్చేసరికి అందరూ గప్‌చుప్‌గా నవ్వు ముఖాలతో స్వీటు అందుకున్నారు థ్యాంక్స్ అంటూ.

మరో నోటీసు నో స్మోకింగ్ ఇన్ పబ్లిక్ ప్లేసెస్ ''ఏదో గుడ్డిలో మెల్ల'' అనుకున్నారు. ■

## ఓ మాయ, నాయకుడా

కోట్లు, కోట్లు, ఖర్చుపెట్టి ఆనకట్టలు, 'కట్టినా'
లక్షలకి, లక్షలు, పావలా 'రుణాలిచ్చినా'
వేలకి, వేలు, రాయితీలు 'కల్పించినా'
వందలకి, వందలు, బ్యాంకిలోన్లు, మాఫీలు 'చేసినా'
'ఒకే' ఒక ఓటు కోసమే 'ఈ మాయే అని'
'జనం, నిజం, తెలుసుకొన్నార్లే', నాయనా
జరా! నీ హుషారు తగ్గించు 'అయినా'
చిల్లర పార్టీలు ఏకమైనా, కొట్టుకొనిపోతాయి 'సునామీ లోనా'
కొత్త సైన్యం పవరు చూసావుగా 'స్వయానా'
మెరుపువేగం పుంజుకొంది ప్రతి జిల్లా'లోనా'
'సి.ఎమ్' సీటు కావాలంట, పిస్తోలు ఆలుడికి 'నేనా?'
'నువ్వా' అనే యుద్ధం ప్రకటించినా! బావ ఖంగుతినినా
ఈ సందట్లో 'ససేమియా'లా- కొత్త జెండా రెపరెపలాడేనా!
కొత్త సంవత్సరం తప్పక కోరిక తీరేనా!

ఉయ్యూరు జగదీశ్వరరావు

## న్యాయమూ...అమీబా

న్యాయం
అమీబా లాంటిది!
అయితే రూపాల మారకంలో ఉంది తేడా!

అమీబా నేమో
తన రూపును తానే
మార్చుకుంటూ ఉంటుంది!

న్యాయం రూపాన్ని
అన్యాయమే నచ్చినట్లుగా
అడ్డగోలుగా మారుస్తూ ఉంటుంది!!!

రఘువర్మ